# హిప్నాటిక్

"చైతన్య"



"శ్రీవణ్ణ ఎక్కడికి పోయేడురా ? సినిమాకి టైమవుతోంది, తొందరగా వెళ్ళకపోతే బస్సు దొరకదు" అడిగేడు మధు.

"లైబ్రరీకి పోయేడు" జేబులోంచి సిగరెట్టు తీస్తూ అన్నాడు రంగనాధం

"ఛీ నోర్మూయ్ ! ఆ వెధవకి యూనివర్సిటీలో గడిపిన యీ రెండేళ్ళలోనూ లైబ్రరీ గుమ్మం ఎటుకేముందోకూడా తెలియదు నాకు చెప్తున్నావా ? జోకులెయ్యకు "

"వాడికీమధ్య కొత్తపిచ్చి పట్టింది నీకు తెలియదా ?"

"ఆ అమ్మాయి పేరేమిటి ?"

"అమ్మాయి కాదు "

"అదికాక వేరే పిచ్చిలుకూడా వున్నాయేమిటి వాడికి ?"

"వాడి కొత్తపిచ్చి గురించి మన హాస్టలులో సగంమందికి తెలుసు నీకు తెలియకపోడం ఏమిటి?"

"ఒరేయ్ ! నీకు ఏదైనా వంక దొరగ్గానే, నేనేదో తెలివితక్కువ వెధవనని ప్రూవ్ చెయ్యాలని ఛస్తూంటావు సగంమంది హాస్టలువాళ్ళకి తెలియడం ఏమిటి ? వెధవ అతిశయోక్తులూ నువ్వూను "

"పోనీ యింతవరకూ వాడి సంగతి నలుగు రైదుగురుకి చెప్పివుంటాడు నీదాకా రాలేదా అని "

"మొబైల్ ఇన్ఫర్మేషన్ సెంటరు నీ పేరని ఒప్పుకున్నాను కాని అసలు సంగతి చెప్పలేదు "

"స్ప్రహతప్పితే వేసుకునే మందేదైనా నీ జేబులో వుందా ?" రంగనాధం పొగ వదులూ అన్నాడు

"ఒరే ! మళ్ళీ మొదలెట్టేవూ డొక్కుజోకులు చెప్తావా తన్నమన్నావా ?"

"అదేమిటి ? యన్ టి రామారావు గారి కొత్తచిత్రమా ? లేక నాగేశ్వరరావుగారి కొత్త చిత్రమా ? 'చెప్తావా తన్నమన్నావా !' చాలా బావుంది పేరు "

"అది చేస్తే నీ కొత్త చిత్రం అవుతుంది గాడిదా !"

"హిప్నాటిజమ్ !" అని దూరంగా హాస్టలు డాబామీద నిలబడ్డ ఒక స్టూడెంట్ని చూపి చెయ్యూపేడు రంగనాధం

"మళ్ళీ జో బాబోయ్ ! నిజమే" అన్నాడు మధు

"పద సినిమాకి టైమవుతోంది బస్సులో తీరిగ్గా చెపుతాను" అని రంగనాధం, మధుని ఔట్గేటుకి లాక్కుపోయేడు

తీరా పది నెంబరు బస్సులో కష్టపడి తోసుకుని ఎక్కేక, ఒకసారి కుడికాలుమీద, ఒకసారి ఎడంకాలుమీద నిలబడి బ్యాలెన్సు చేస్తూ ప్రయాణం చేస్తూంటే మాట్లాడుకోడానికి కుదరలేదు దానికి తోడు లేడీస్ హాస్టలు దగ్గిర బస్సులో 'గులాబీ పువ్వు' అనే అమ్మాయి ఎక్కింది ఆ అమ్మాయి అసలు పేరేమిటో అటెండెన్సు వేసే లెక్చరరుకి తప్ప మరెవరికీ తెలియదు కాని యూనివర్సిటీలోకి నిన్న వచ్చిన గుంటవెధవకి కూడా గులాబీపువ్వు నామస్మరణే !

ఎలాగా ఎవడో పామ్ఎశాస్త్రి తనకీ గులాబీకీ కళ్ళమధ్య గోడలా నిలబడ్డాడుకదా, గులాబీ వీక్షణా నందం ఎలాగా లేదు, కథ విందాం అనుకుని మధు, రంగనాధాన్ని చేత్తో పొడిచి, కళ్ళతో ప్రశ్నలు వేసేడు రంగనాధం, మధుని మింగేశేటట్టు చూసేడు 'ఏం కావాలి ?' అన్నాడు ఒక్క క్షణం కళ్ళు మధుకేసి తిప్పి, వెంటనే మధు చెప్పే సమాధానం కూడా వినకుండా యింకెటో చూడ్డం మొదలెట్టేడు అదృష్టంకొద్దీ రంగనాధానికీ, గులాబీకీ మధ్య అడ్డుగోడలింకా లేవలేదు మధు అది చూసి నోరుమూసుకున్నాడు

బస్సు దిగుతూనే థియేటరుకేసి పరుగెత్తేరు

రంగనాధం సినిమా అయ్యేక చెప్పేడు --

'యూనివర్సిటీ గేటుబయట మొన్న ఇద్దరు కోయవాళ్ళు వీడిని పట్టుకున్నారు వీడి ముఖంలో మంచి వర్చస్సు వుందన్నార వీడు ప్రస్తుతం

కల్లీకొట్టుముందు నిలబడివున్నామకాని, అయిదేళ్ళు తిరక్కుండా సినిమా స్టార్, దేశ నాయకుడో అవ్వక తప్పదన్నారు వీసు వాళ్ళకో మరీ ఎక్కువ చెప్పేం చేసుకుంటే అందరూ వినేసి, వీడిని సినిమా స్టార్, దేశనాయకుడో అవ్వకుండా కాళ్ళట్టుకు క్రిందకి లాగేస్తారని (ఇక్కడ యూనివర్సిటీలో ఎవడైనా ఫస్టు వస్తాడని అనుమానంగా వుంటే ప్రొఫెసరుగారి దగ్గర్నుంచి, లాబ్‌లో అప్పన్న వరకూ అందరూ కాళ్ళట్టుకుని క్రిందకిలాగి, ప్రొఫెసర్‌గారి పుత్రుడిని పైకి తోసినట్టు)వాళ్ళని ఎవరూ చూడకుండా రూమ్‌కి తీసుకుపోయేడు వాడి రూమ్మేటు సంగతి తెలుసుకదా! పిఠాపురం హాస్టల్లో, హాస్టలు నెంబరు రెండు వందల పదహారులో, రూమ్ నెంబరు తొమ్మిది వందల యాభై ఆరులో బూతు పుస్తకం వుంది తెచ్చుకో అనగానే, అంతపెద్ద నెంబర్లు ఆంధ్రా యూనివర్శిటీ హాస్టల్సులో ఎక్కడున్నాయా? అని కూడా ఆలోచించకుండా పరిగెట్టే రకం అలాంటిదే ఏదో ఆ రూమ్మేటుకి చెప్పి పంపించేసేడు ఆ కోయవాళ్ళ వీడిని కూర్చొపెట్టి ముందు ప్రెసిడెంటు గిరి, ప్రెసిడెంటు నీలం సంజీవరెడ్డిలతో తీయించుకున్న ఫోటోలు చూపించేరుట మన ప్రెసిడెంట్ల సంగతి తెలుసుకదా! ఫోటో అనగానే నవ్వుకుంటూ దిగిపోతారు తీరా తీయించుకున్నాక అడుగుతారు మొహమాటానికి "మీరెవరు? ఎందుకొచ్చేరు?" అని అది అనవసరం ఫోటో అని తరవాత తెలిసినా వాడి కెమెరా ఊడ లాక్కోలేరు కదా! దాని తరవాత నట సితామహులు, అంటే రామారావు, నాగేశ్వరరావుగార్లతోనూ, అలాంటి సినిమాదేవుళ్ళతోనూ కలిసి తీయించుకున్న ఛాయాచిత్రాలు వీడి ముందు పారేసేరుట "అబ్బో! అబ్బో" అన్నాట్ట వీడు వాడి సంగతి తెలుసుకదా నీకు! దాంతరవాత ఓ పది నిముషాలు ముఖస్తుతి మళ్ళీ కానిచ్చి, పూజ చేస్తాం అన్నారుట వీడు సినిమా స్టారులేక మరియు దేశనాయకుడు అయ్యే ప్రోగ్రామ సఫలం అవ్వడానికి పూజ చాలా అవసరం అన్నారుట ఊరికే చేస్తున్నారనుకుని 'సరే' అన్నాట్ట మనవాడు -- చాలాతెలివైనవాడినని అనుకోడం వీడికి అలవాటే కదా — ఫ్రీగా ఎన్ని ఛాన్సులు కొట్టేస్తున్నానో అనుకునివుంటాడు వాళ్ళల్లో ఒకడు వుల్లలు రెండు పీకి 'హాంఫట్, హాంఫట్' అని వీడి నుదుటిమీద ఇంత కుంకం మెత్తి "నా కళ్ళల్లోకి చూడు" అన్నాట మన

# డైనమైట్

వాడు, కోయవాడి కళ్ళల్లో గులాబీ పువ్వు కనబడుతుందనుకున్నాడేమో, దీక్షగా వెతికేశేడుట కోయవాడు అటూ, ఇటూ వూగి వీడిమీద విభూతి జల్లేటప్పటికి మనవాడు కూడా అటూ, ఇటూ వూగడం మొదలెట్టేడుట. 'చూడు ఇదిగో' అని ఎడంచేవు చప్పట్లుకొట్టి, "ఊఁ! ఇదిగో" అని కుడిచేవు చప్పట్లు కొడితే, మనమంతా దోమల్ని చంపడానికి అటూ, ఇటూ ఎగిరినట్టు ఎగిరేడుట మనవాడు ఈ నాటకం ఆపి ఆ కోయవాడు "చూడు! రా! రా!" అంటే వీడి కళ్ళముందే రెండు పుల్లలు ఎగిరివచ్చి ఆ కోయవాడి చేతిలో పడ్డాయిట దాంతో వీడికి మతిపోయింది 'అదేమిటి?' అన్నాట్ట "రెండు పుల్లలు, రెండు వందలు" అన్నాట్ట కోయవాడు 'అంటే' అన్నాట్ట మనవాడు, అప్పటికి కాస్త సద్దుకుని కోయవాడు 'పెట్టె తెరు నాన్న పంపలేదా? రెండు వందలు అమ్మకిచ్చుకో" అన్నాట్ట అంటే వీడు "మా అమ్మకి డబ్బు మా నాన్న వేరే యిస్తాడు, నేనెందుకివ్వడం?" అన్నాట్ట కోయవాడు కళ్ళెర్రజేసి "పాపా! తీసికరా పోలెమ్మకి కావాల" అన్నాట్ట పోలెమ్మో, గోలెమ్మో కాని, వీడి దగ్గర ఊడ్చితంతే చిల్లిగవ్వ లేదు ఆ రోజు వాడికి మనియార్డరు వచ్చి అప్పటికే రెండు రోజులయిపోయింది ఇంకేం డబ్బు? 'నా దగ్గరలేదు' అన్నాట్ట కోయవాడు, రెండోవాడిని చూసి, వీడికేసి చూసి 'అబద్ధం చెప్పకు భస్మం' అన్నాట్ట వీడు ఏడుపుమొహం పెట్టి 'నిజంగా లేదు' అన్నాట్ట ఆ కోయవాడికి ఫేస్ రీడింగ్‌లో పాండిత్యం అప్పుడు బాగానే పనికొచ్చింది వీడి ఏడుపు నిజం ఏడుపులాగే కనబడి మళ్ళీ పక్కనున్న తబలాగాడితో "పిట్ట ఎగిరిపోయింది" అన్నాట్ట మనవాడు తరవాత నన్నడిగేడు 'పిట్ట ఎగిరిపోడం ఏమిటి?' అని 'అదంతేలే! హాస్టలు చుట్టూ పిట్టలు ఎగురుతుంటే, కోయవాడికి ఒకటి కనబడివుంటుంది వాడిలో కవిత్వం హఠాత్తుగా పైకి తన్నుకొచ్చి అలా అనివుంటాడు' అన్నాను మనవాడితో లేపోతే వాడివే పిట్ట అంటున్నాడని చెపితే 'ఛీ! నాన్సెన్స్' అని దెబ్బలాటకి రాడా! ఇంతకీ, ఆ కోయవాడు, అంత పెద్దమొత్తం ఈ రాజకుమారుడి దగ్గర్నుంచి ఎలాగా రాలదని గ్రహించి బేరం మొదలెట్టేడు

'సరే! ఎంతుంది?' అన్నాట్ట 'ముప్పావలా' అన్నాట్ట వీడు కోయవాడు ఏడుపుమొహం పెట్టి 'అబద్ధం చెప్పకు. భస్మం' అన్నాట్ట మళ్లీ మనవాడు ఆల్‌మోస్ట్ ఏడుస్తూ, మూడు పావలాలూ తెచ్చి కోయవాడికి ధారపోసేడుట ఆ కోయవాడు దొరికింది కాస్త రొంటిని దోపుకుని 'ఇదిగో' అని వీడికి విభూది ఇచ్చేట్ట "సినిమా టారు కావాలంటే తాయత్తు కావాల డబ్బులేదు తాయత్తు లేదు ఈ విభూది పారెయ్యకు మంచి చేస్తది ముప్పావలా అయినా పోలెమ్మ ప్రసాదానికి చాలు. మూడు నెలల్లో మళ్లీ తిరిగొస్తా" అన్నాట్ట. వాళ్ళ వెనకాలే వీడు రూము బయటకు నడుస్తుంటే, పోతూ పోతూ వాడు వెనక్కి తిరిగి 'ఎగిరిపో! పో' అన్నాట్ట హఠాత్తుగా మనవాడికి గాలిలో ఎగిరి రూములోకి పోయినట్టు అనిపించిందిట గుండెలు చేతులో పెట్టుకుని, రూము తలుపులు మూసుకుని ఆంజనేయ దండకం బయటికి తీసేట్ట"

"ఆంజనేయ దండకం ఎక్కడ్నుంచి వచ్చింది వీడి దగ్గర. వాడి రూమ్మేటులో కలిసి యింకేవో దండకాలు చదవడం అలవాటవ్వలేదా?" అన్నాడు మధు.

'ఓ రోజు వీడికి మనియార్డరు వచ్చిందని తెలిసి, మేమంతా వీడిని ప్రేమగా పలకరించి వీడిని "డ్రాక్యులా' సినిమాకి తీసికెళ్ళేం'

"బుకింగ్ ఆఫీసు వరకూ వాడిని మీరు తీసికెళ్ళివుంటారు ఆ పైనించి వాడు మిమ్మల్ని తీసుకెళ్ళివుంటాడు కథలో తప్పులు చెప్పక' అన్నాడు మధు కోపంగ


"సరేలేవో! సంతోషించేంలే తెలివితేటలకి! ఏవయితేనేమిటి? ఇంతకీ "డ్రాక్యులా" సినిమా చూసి బయటికి వస్తూనే ఎదురుగావున్న పుస్తకాల షాపులోకి నడిచేడు "ఏం! సినిమా చూసేక 'డ్రాక్యులా' నవలకూడా చదవాలనిపిస్తుందా?" అని అడిగేం మాకేసి కోపంగా చూసి, ఆంజనేయ దండకం కొన్నాడు


"ఇంతకీ కోయవాడి కథ యింతేనా, ఇంకా ఏమైనా వుందా?"

"ఏమిట్రోయ్! నీకు నేను కథ కల్పిస్తున్నానని అనుమానంగా వున్నట్టుంది. కరేమిటి నీ తలకాయ ఇది నిజం"

"సరేలేవోయ్! చెప్పు."

"ఏం చెప్పడం! ఆ కోయవాడి విజిట్ తరవాత



మనవాడిలో రియాక్షన్ చాలా విచిత్రమైనది వచ్చింది "వాడిచ్చిన వీభూది పారెయ్యిరా" అంటే 'ఎందుకురా? పారేస్తే ఏమవుతుందో! దాచుదాం" అని ఆ వీభూది పాకెట్టు తీసికెళ్ళి బూతు పుస్తకాల రావుగాడి టెక్స్టు బుక్కుల మధ్యని దాచుకున్నాడు అక్కడుంటే వచ్చేయేడాదివరకూ ఆ వీభూది పోదని వాడి నమ్మకం ఆ రావుగాడు ఈ మధ్య డీసెంట్ బుక్కుల్ని మరీ అసహ్యించుకుంటున్నాట్ట అందుకే వీడికా నమ్మకం కూర్చుని ఆలోచించి వాడొకటి అడిగేడు నన్ను — 'ఆ కోయవాడు నన్ను గాలిలో ఎలా ఎగిరించేడు?" అని — "పిట్ట ఎగిరిపోయింది అన్నాడు కదా! వాడు పిట్టల ఎక్స్‌పర్టేమో — నన్నూ పిట్టలా ఎగిరించేడు" అన్నాను నేను వాడికి కోపంవచ్చి నన్ను బాగా తిట్టేడు - నా మీద జాలి పడ్డాడు కూడా — 'దేవుడు కొంతమందిని నీలా మొద్దు బుర్రల్లా ఎందుకు చేస్తాడో పాపం! దేవుడికి దీనికి సమాధానం ఇచ్చుకోక తప్పదు" అన్నాడు.

"ఈసారి ఆయన్ని కలుసుకున్నప్పుడు కను క్కుందిగ్గానీ ప్రస్తుతం ఏంచేద్దామని నీ ఉద్దేశ్యం? ఆ కోయవాళ్ళింకా ఇక్కడే తిరుగుతూవుండి వుంటారు నీలాంటివాళ్ళు నలుగురైదుగురు వాళ్ళకి దొరక్కపోయుంటారా? వాళ్ళని పట్టుకుని నాలుగు తగిలించి మూడు పావలాలూ లాక్కుంటే రెండు కాఫీలైనా వస్తాయి" అన్నాన్నేను

వాడు నన్ను చంపేసేటట్టు చూసేడు 'ఎప్పుడూ వెధవ ఆలోచనలే, వాడి దగ్గర్నుంచి మనం యివ్వాళ నేర్చుకున్న పాఠం ఏమిటి? మహాత్మాగాంధీ ఏమన్నాడు? 'అందరి దగ్గర్నించీ నేర్చుకోవాలి' అన్నాడు ఎంత బుర్రలేని వాడి దగ్గరైనాసరే నేర్చుకోడానికి ఏదో ఒకటి ఉంటుంది అందుకే ఆఖరికి నీ దగ్గర్నించికూడా నేను నేర్చుకుంటాను' అన్నాడు నామీదే జోక్ వేస్తూ ఇంతకీ వాడు కోయవాడి దగ్గర్నించి నేర్చుకున్న దేమిటంటే "ప్రతీ మనిషీ మిగిలిన మనుష్యులమీద ప్రాక్టీసుతో అథార్టీ చెయ్యొచ్చు — గాలిలో ఎగిరించొచ్చు - గులాబీపువ్వుని వయ్యారంగా నడిచి వచ్చి వళ్ళో వాలేటట్టు చెయ్యొచ్చు — ఎలా — హిప్నాటిజంతో! అదీ కథ" అన్నాడు రంగనాథం

"చంపేవు పో, అయితే లైబ్రరీలో ఏం చేస్తున్నాడు?"

"జ్ఞాన సముపార్జన"

"అంత కష్టమైన పద్ధతి ఎందుకు? ఆ కోయవాడి దగ్గరే ట్రైనింగ్ తీసుకోవచ్చుగా!" అన్నాడు మధు

"నీకు మరీ యింత బుర్రలేదని ఈరోజే తెలిసింది కోయవాడిదగ్గర ట్రైనింగ్‌కి డబ్బు ఖర్చు అవుతుంది లైబ్రరీలో అయితే ఫ్రీ అదేకాక ఆ కోయవాడు తన వ్యాపార రహస్యాలు మనవాడికి చెపుతాడా? నేర్పేస్తే వీడుకూడా బట్టలు మార్చి, ఆ కోయవాడిలాగే బయల్దేరితే కాంపిటీషన్ పెరగదా? కృష్ణగాడు అలా చెయ్యకుండా వుంటాడని నాకు కూడా నమ్మకంలేదు—ఈ రోజుల్లో మనకి వుద్యోగంలో వచ్చే డబ్బుకంటే, ఆ కోయ వాడికే ఆదాయం ఎక్కువయ్యివుంటుంది"

"పద వాడినోసారి పలకరించివద్దాం" అన్నాడు మధు

కృష్ణ రూముకెళ్ళే దారిలో మధు అడిగేడు "కృష్ణగాడి 'హిప్నాటిజం' ప్రావీణ్యం ఎంతవరకూ వచ్చింది? ఇంకా చదవడంలోనే వున్నాడా? ప్రాక్టీసు కూడా మొదలెట్టేడా?"

"వాడు మనలాంటి మొద్దుమొహం కాదు రెండు రోజులు చదివి, థియరీ అర్థం చేసుకుని, ఇప్పుడు ప్రాక్టీసు మొదలెట్టేడు త్వరలో ప్రయోగాలు కూడా చేస్తాడుట"

కృష్ణ రూమ్‌కెళ్ళి తలుపు కొట్టగానే, గదిలో ఎవరో అటూ యిటూ పరిగెడుతున్న చప్పుళ్ళు వినబడ్డాయి రెండు నిముషాలవరకూ తలుపు తెరుచుకోలేదు మధు 'ఏమిటి?' అన్నట్టు చూసేడు రంగనాథంకేసి

"లోపల రావుగారు చదువుకుంటున్నారు వారికి పరవాభంగం కలిగిన రెండు, మూడు నిముషాలవరకూ మామూలు మనుష్యులు కాలేరు శాంతం భోషాణం వీడి రూముకి ఎప్పుడొచ్చినా యిదే గోల" అన్నాడు రంగనాథం

"మనవాడొచ్చి తెరవచ్చుగా?"

రంగనాథం మూర్ఖుడికేసి చూసే మహా ఋషిలా చూసేడు మధుని

"మనవాడు రూములో వుంటే యీపాటికి తలుపు తెరుచుకునేదికాదా పామరుడా? మనవా డెక్కడికి పోయేడో కనుక్కోడానికే మనం యిక్కడ వెయిట్ చేస్తున్నది అంతేకాని రావుగారిని శ్రమ పెట్టి సంతోషించడానికికాదు" అన్నాడు

ఇంతలో తలుపుతెరిచి, ఓరగా చేసి, తలుపు వెనకవించి అల్లావుద్దీన్ ఖిల్జీని తెరవెనకనించి చూసిన రాణీపద్మినిలాగా "ఎవరు మీరు? ఏంకావాలి?" అని అడిగేడు రావుగారు

రంగనాథం "క్రిష్ణ ఎక్కడికిపోయేడో కనుక్కుందామని" అన్నాడు

"సముద్రపుటొడ్డుకి పోయేడు ఓ గంట పోయేక వస్తానని చెప్పేడు" అన్నాడు రావుగారు

"అదే అయ్యివుంటుందిలెండి, మీరేం చేస్తున్నారు?" అన్నాడు రంగనాథం

"చదువుకుంటున్నాను" అన్నాడు రావుగారు

"అప్పలకొండ కొట్నుంచి అద్దెకి తెచ్చినవేనా? పాపం! చాలా కష్టపడి చదువుతారు వెడతాం!" అన్నాడు రంగనాథం

వాళ్ళు వెనక్కి తిరగ్గానే, రావుగారు కోపంగా ధడేలుమని తలుపు మూసేడు

రంగనాథం మెట్లు దిగుతూ అన్నాడు 'మనవాడికి బుర్ర తిరుగుడు సగం రావుగారి మూలానే అని నా అనుమానం రోజులో పన్నెండు గంటలు మనవాడు తనంతట తాను తిరుగుతాడు మిగిలిన పన్నెండు గంటలూ రావుగారు డిస్టర్బెన్స్ లేకుండా సాహిత్యం చదువుకోడానికి వీడిని బయటికి తోల్తూవుంటాడు ఆ రావుగారితో ఓ సంభాషణా వుండదూ నా తలకాయా వుండదూ"

"అయినా వీడు సముద్రపుటొడ్డున ఏం చేద్దామని పోయేడంటావు?" అన్నాడు మధు

"హిప్నాటిజమ్ ప్రాక్టీసు మొదలెట్టేసేడేమో! సరదాగా సముద్ర కెరటాల్ని వెనక్కి పంపించడం ప్రాక్టీసు చేస్తూవుండచ్చు" అన్నాడు రంగనాథం

"నోర్మూయ్! వాడికేమైనా పిచ్చా?" అన్నాడు మధు

"నీకింకా ఏమైనా అనుమానమా?" అన్నాడు రంగనాథం

సముద్రపుటొడ్డున కృష్ణ వొంటరిగా కూర్చునివుంటే రంగనాథం, మధూ దగ్గరగా వెళ్ళేరు

## మనుగడతీరా, మనిషి పతనమా


అవసరానికి అబద్ధమాడితే
అది ధర్మబద్ధమే అన్నాయి శాస్త్రాలు
అబద్ధమాడడమే ఒక అవసరమయిపోతే
ఇంక ధర్మం బ్రతికి బట్టకట్టగలిగేదెలా అంది నా అంతరంగం


మనుగడకని మోసంచేస్తే
పాపం కాదన్నాయి ధర్మశాస్త్రాలు, పరమాత్మ అవతారాలు
మోసాలు చేయడమే మనుగడైపోతే
ఇంక పుణ్యం మిగిలేదెలా అంది నా మనస్సాక్షి

స్థితి మెరుగుపడడం కోసం ద్రోహంచేస్తే
క్షమార్హత పొందొచ్చే అన్నాయి నీతిశాస్త్రాలు
ద్రోహాలు చేయడమే స్థితికాభరణంగా పరిగణింపబడితే
ఇంక నీతికి నిలువ నీడ ఉంటుందా అన్నది నా నీతితత్వం

ప్రతి దుష్కర్మ దుర్మార్గం సర్వసాధారణమయిపోతే
జగతిలో నిలువగలిగే మతమేముంటుంది?
మానవత్వం కొన ఊపిరితోనైనా నిలిచేదెలా?
మానవజాతి క్రూరమృగజాతికంటే హీనమవదా?

— "లఖవ్"




"ఏం చేస్తున్నావురా యిక్కడ?" అన్నాడు మధు

కృష్ణ సముద్రంకేసి తీక్షణంగ చూస్తున్నవాడు, చూపు మరల్చి తీక్షణంగా రంగనాథం, మధుకేసి చూసేడు రెప్పవాల్చకుండా

"మీకేం కనబడుతోంది?" అన్నాడు కృష్ణ

"ఓ పిచ్చాడు" అన్నాడు రంగనాథం, బుర్ర గోక్కుంటూ

"ఎక్కడ?" అన్నాడు కృష్ణ చుట్టూ చూస్తూ

"నీ వెనక నుంచున్నాడు ఇంతసేపూ ఇప్పుడు పోయేడులే" అన్నాడు

మధు ఆయోమయంగా చూసేడు రంగనాథంకేసి

"పద రూమ్‌కి పోదాం" అన్నాడు మధు, కృష్ణతో

కృష్ణ లేచి వాళ్ళలో నడుస్తూ హఠాత్తుగా "ఇటు చూడండి" అని వేలితో తప్పట్లుకొట్టి రెండు పిడికెళ్ళూ బిగించి పైకి చూపెట్టేడు

అలాచేసి "మీకెలా అనిపిస్తోంది?" అన్నాడు

"నిన్ను చూస్తే భయమేస్తోంది" అన్నాడు మధు

"చూసేరా! అదే హిప్నాటిజం" అన్నాడు క్రిష్ణ

రంగనాథం నవ్వాపుకున్నాడు "అయితే హిప్నాటిజం నేర్చేసుకున్నావన్నమాట" అన్నాడు

"అప్పుడే ఎక్కడ? ఇంకొంచెం ప్రాక్టీసు చేస్తే యింకా బాగా వస్తుంది ఇవ్వాళ రాత్రి కోయదొరతో మీటింగ్ పెట్టేను" అన్నాడు క్రిష్ణ

రంగనాథం చాలా శాంతంగా అన్నాడు "క్రిష్ణా! నీ మంచికోరిన మిత్రులం చెప్తున్నాం విను, ఈ పిచ్చి యింక చాలు మీ రూమ్మేటు నడిగి ఓ సాహిత్యం పుస్తకం తీసుకుని ఈ రాత్రి చదవడానికి ప్రయత్నించు కాస్త మనసు మళ్ళుతుంది ఆఖరికి రావుగారి సాహిత్యానికి కూడా వుపయోగాలున్నాయని యీరోజే తెలిసింది ఈ హిప్నాటిజం పిచ్చిలో ఇంకొన్ని రోజులున్నావంటే, మీ నాన్నగారికి వుత్తరం రాసి పిలిపించాల్సి వస్తుంది"

"ఓరీ! నాకు మతిపోయిందనుకున్నావా? నా కళ్ళల్లోకి చూడు సూటిగా ఏం కనబడుతోంది?" అన్నాడు క్రిష్ణ

"బాబ్బా!" అని తలమీద కొట్టుకున్నాడు రంగనాథం

* * *

మర్నాడు పొద్దున్న క్రిష్ణని చూసిన రంగనాథం కొద్దిగా ఆశ్చర్యపోయిన మాట నిజం

"ఏం కథ? మారినట్టు కనబడుతున్నావు" అన్నాడు

"మారక! నువ్వు చెప్పినదే నిజమని తెలిసింది ఇదంతా నాన్సెన్సు" అన్నాడు క్రిష్ణ రంగనాథం అనుమానంగా క్రిష్ణకేసి చూసేడు -"నన్ను ఫూల్ చెయ్యడానికిలా అనడంలేదుకదా!"

"ఆఫ్‌కోర్స్ అందుకే అంటున్నాను లేపోతే మారిపోయేననుకుంటున్నావా?"

"ఒరే నీకు పిచ్చి ఎక్కింది"

"లేకపోతే ఏమిట్రా! చంపుకుతింటున్నావు నాకంత తెలియదనుకుంటున్నావా?" రంగనాథం హాయిగా గాలి పీల్చుకున్నాడు "వీడికీ పిచ్చి తొందరగానే కుదిరింది" అనుకున్నాడు

"అది సరే! నిన్న రాత్రి ఏమయింది? ఆ కోయ --" ప్రక్కకి చూస్తే క్రిష్ణ కనబడలేదు రంగనాథం గాభరాగా ఇటూ అటూ చూసేడు రాధారాణి అనే రంగులచిలక వైపు వేగంగా నడుస్తూ కనబడ్డాడు క్రిష్ణ

"ఆ పిచ్చికంటే యిదే నయం" అనుకున్నాడు రంగనాథం

* * *

"రోగం వస్తే ఇంతవరకూ ఎవడికైనా ప్రత్యేకంగా క్లాసు టెస్ట్ పెట్టేడా ఈ ప్రొఫెసరు యముడు? నీకు కావాలంటే యిప్పుడు రూల్సు మారుస్తాడా? పిచ్చివేషాలూ నువ్వూను" అన్నాడు మధు

"మన బద్దక చక్రవర్తి ప్రొఫెసరుగారు పెట్టేవే యేడాదిలో నాలుగు టెస్టులు వాటిల్లో వచ్చిన మార్కులనించి ముఫై పర్సంట్ ఫైనల్సులో తీసుకుంటున్నాడు ఒక టెస్టు ఎగిరిపోతే ఎంత నష్టమో ఆలోచించేవా?" రంగనాథం ఏడుపు మొహంపెట్టి అన్నాడు

"ఆలోచించేను నీలాగే ప్రతివాడూ ఏదో రోగం వంకపెట్టి వాడి గర్ల్‌ఫ్రెండుతో సినిమాకి పోతూ టెస్ట్‌మిస్ అవుతూ, మళ్ళీ నాకోసం ప్రత్యేకం టెస్ట్ పెట్టండి అంటాడు ప్రొఫెసరుగారికి టెస్ట్‌లు పెట్టడంతప్ప యింకో పనుండదు ఏడాదంతా"

"డాక్టరు సర్టిఫికేటు తెచ్చేనోయ్! సినిమా టిక్కెట్లు కాదు"

"సరే! ఈ రోజుల్లో సినిమా టిక్కెట్లకంటే చీప్‌గా దొరుకుతున్నాయి డాక్టరు సర్టిఫికేట్లు ఎవడికి లెక్క"

"ఒరేయ్! నువ్వు నా ఫ్రెండువా? శత్రువ్వా?"

"వెధవా! రెండేళ్ళబట్టి కలిసి చదువుకుంటున్నాం ఇంకా నీతో ఫ్రెండ్‌లా వుంటానని ఎలా అనుకున్నావు? నీగురించి నీకు చాలా దురభిప్రాయం వున్నట్టుంది"

"జోకులు! జోకులు! అవితప్ప పనికొచ్చే సలహా యింతవరకూ నీనించి వినలేదు ఎందుకొచ్చిన ఫ్రెండువిరా?"

"ఒరే! నీకూ తెలుసు, నాకూ తెలుసు ప్రొఫెసరుగారికి నచ్చచెప్పేవాడు, ఒట్టి ఆయనవేతే నచ్చజెప్పించుకునేవాడూ ఒకడే యీ ప్రపంచంలో వాడు నీ దురదృష్టంకొద్దీ ఆయన కొడుకు ఆ పుత్రరత్నానికీ నీకూ మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమంటుంది "ఫరవాలేదు! ప్రొఫెసరుగారు స్పెషల్ టెస్ట్‌కి వప్పుకుంటారు" అని అబద్ధాలు ఎలా చెప్పమంటావురా? నాకు నువ్వు ఎంత శత్రువైనా అప్పుడప్పుడు నాయరు హోటల్లో నీ డబ్బుతో ఉప్మా తిన్నాను కదా! నిన్ను రక్షించగలిగింది ఆ దేవుడొక్కడే - ఆ దేవుడు కాస్త ఢిల్లీలో బిజీగా వున్నాడుట – ఎలెక్షన్లు కదా?" అన్నాడు మధు

మౌనంగా వీళ్ళిద్దరి సంభాషణా వింటున్న క్రిష్ణ సలహా యిచ్చేడు, "ఒక్క మార్గం వుంది"

రంగనాథం ఆశగా క్రిష్ణవంక చూసేడు

"వెళ్ళి ప్రొఫెసరుగారి కొడుకు కాళ్ళట్టుకో"

"పట్టుకోడానికి అభ్యంతరంలేదు వసుదేవుడంతటివాడే చేసేడా పని – దానిదేముంది కాని, వసుదేవుడిగారి శాల్తీలాకాక మన శాల్తీ ఫెడేలుమని తంతుంది లాభంలేదు" అన్నాడు రంగనాథం విరక్తిగా

"తూర్పు ఎటో తెలుసుగా!" అన్నాడు క్రిష్ణ

'ఏం చెప్తున్నాడో మళ్ళీ' అని ఆశగా చూడ్డం మొదలెట్టిన రంగనాథం, జోకు గ్రహించి "నోర్ముయ్" అన్నాడు కోపంగా

మర్నాడు డిపార్ట్‌మెంటు ప్రొఫెసర్‌గారు, రంగనాథం కారిడార్‌లో కనబడినప్పుడు "రంగనాథం!




డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

**యం వై. ఎస్ - యార్కెలా**

మావారి వయస్సు 30 సంవత్సరములు. 7, 8 నెలల నుండి కడుపులో నెప్పిగా వుండి రోజూ 3, 4 మార్లు విరోచనం అవుతుంది మోషన్ సరుగుగా వుంటూడదట దీనికి కారణం ఏమిటి ? ఏ మందులు వాడాలి ?

★ బేసిలరీ డిసెంటరీగానీ అమీబిక్ డిసెంటరీ గాని ఉన్నవారికి పై లక్షణాలు ఉంటాయి మల పరీక్ష చేయించుకోవటం చాలా అవసరం. ఒకసారి, రెండుసార్లు పరీక్ష చేయించినా డిసెంటరీకి కారణమైన "అమీబా"లు కనబడకపోవచ్చును వెనువెంటనే మూడు, నాలుగుసార్లు పరీక్ష చేయించటం, అప్పటికీ తేలకపోతే "సిగ్మాయిడోస్కోపీ" చేయటం చాలా అవసరం

రోగనిర్ధారణ అయిన తర్వాత ఫ్లజైల్ మాత్రలు వరుసగా 10 లేక 15 రోజులపాటు వాడవలసి ఉంటుంది బేసిలరీ డిసెంటరీ ఉన్నప్పుడు టెట్రాసైక్లిన్ కేప్సూల్సు, సల్ఫాడయజీన్ మాత్రలు వాడవలసి ఉంటుంది

**ఎస్ కె - రాజేంద్రనగర్**

మూడు నెలల క్రితం పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకున్నాను. కాన్పు అయిన నెల రోజుల వరకు బ్లీడింగ్ అయి ఆగిపోయినది మరలా నెల రోజులనుండి కొంచెము కొంచెముగా బ్లీడింగ్ అవుతున్నది ఇలా ఎందుకు అవుతుంది ?

★ ఆపరేషన్ అయిన కొన్ని నెలలవరకు ఇలా జరిగే అవకాశం ఉన్నది కాని కాన్పు అయిన నెల రోజులదాకా బ్లీడింగ్ అవటం అంత సహజం కాదు. మీరు లేడీ డాక్టర్ల వద్దకి వెళ్ళి టెస్ట్ చేయించుకోవటం చాలా అవసరం

**కె. బి. ఆర్. నిడ్ప్రోలు / విప్పర్లపాడు**

నా వయస్సు 18 సంII ఇప్పుడిప్పుడే నా తల నెరిసిపోతోంది ఇది తాత్కాలికమేనా ?

★ తలనెరవటం అనేది తాత్కాలికం అని, నిరంతరం అని ఏమీలేదు నెరవటం అనేది నెరవటమే! నిరంతరంగా ఆ వెంట్రుక తెల్లగానే ఉంటుంది తెల్లగా మారిన వెంట్రుక మళ్ళీ నలుపు అవదు. ఒక వెంట్రుక నెరవగానే వెంటనే అన్నీ నెరిసిపోతాయని చెప్పలేము

కొందరికి వెంట్రుకలు కొన్ని మాత్రం ఎన్నో ఏండ్లపాటు నెరసి ఉండటం, వారికే నల్లవెంట్రుకలు అలాగే ఉండటం చూడటం లేదా!

**కె ఎ పి. - రాజమండ్రి**

మా అమ్మాయి వయస్సు 14 సంవత్సరములు. రెండు రొమ్ముల దగ్గర గట్టిగా బిళ్ళలుగా వున్నాయి నెప్పిగా వుంటోందట కాన్సర్ ఏమోనని భయముగా వున్నది

★ ఫైబ్రో అడినోమా అనే "బిళ్ళ"లు సాధారణంగా పెద్ద వయస్కులలో ఏర్పడతాయి అరుదుగా చిన్నపిల్లలలో ఏర్పడే అవకాశం ఉంటుంది ఈ బిళ్ళలు కేన్సర్‌కి సంబంధించినవి కావు

14 సంII వారికి ప్యూబర్టీ అంటే (యుక్తవయస్సు వచ్చే) సమయాలలో రొమ్ములలో "బిళ్ళ"లు ఏర్పడటం కొందరికి సహజం అని చెప్పవలసి ఉంటుంది

మీ అమ్మాయికి ఉన్న లక్షణం కేన్సర్ కాదని చెప్పవలసి ఉన్నది

**యం ఎస్ - సికింద్రాబాద్**

హోమో సెక్స్ అంటే ఏమిటి ? అది ఎందువలన వస్తుంది ?

★ హోమో సెక్సు అంటే స్వజాతి సంపర్కం అని అర్థం

మెదడు పరిపక్వం చెందని యువతీ యువకులలో ఈ లక్షణం అధికంగా ఉంటుంది

వయస్సుకు తగిన కోరికలు సహజంగా తీరే మార్గం లేనివారిలోనూ, వంటరితనంతో బాధపడే వారిలోనూ, కట్టుదిట్టాలు ఎక్కువగ ఉన్నవారిలోనూ ఈ లక్షణం కనుపిస్తుంది ★

---

"కోయస్వాముల వారి దగ్గరికి" అని ముక్కుకి మాటిగా బయలుదేరేడు, రంగనాథం.

"ఆ వెధవని పట్టుకో బిల్లు చెల్లించకుండా పోయేడంటే మనం చొక్కాలు విప్పాలి" అని అరిచేడు కృష్ణ

మధు బిల్లుకీ, తనకి సాయంత్రం కాఫీ టిఫిన్లకీ కలిపి డబ్బు తీసుకుని రంగనాథాన్ని సాగనంపేడు తిరిగివచ్చి కృష్ణ దగ్గర కూర్చున్నాడు

"నేన్నమ్మను" అన్నాడు

"నేబోతున్నాను కథ ఖరీదు ముప్ఫై రూపాయలు — డబ్బు తీసుకురా — కథ చెప్తాను" అని కృష్ణ కుర్చీమీంచి లేచేడు

"గాడిదా! డాంకీ! యాస్! గధా! గార్దభం..." మధు నేపథ్యగీతం పాడుతూండగా కృష్ణ కాంటీన్ లోంచి బయటకుపోయేడు

సాయంత్రం మధు వచ్చి కృష్ణ రూము తలుపు తట్టేడు.

"రూమ్‌లో ఒకడివే వున్నావా ?"

"తప్పుతుందా ? ఎవరైనా మనుష్యులు ఎదురుగావుంటే రావుగారికి పూసిరాదదు — మనుష్యులేనా అవతలికిపోవాలి, రావుగారైనాపోవాలి "

"వాడెక్కడ దొరికేడురా నీకు ? రూమ్మేటుని మార్చుకోకూడదూ !"

"పాపం ! వాడెక్కడికిపోతాడురా ? ఇంకెవడి రూములోవున్నా, మనవాడి అలవాట్లు చూసి, పీడిని ఏడిపించుకుతినరూ ! — పీడిని ఎలాగో అలా నేనే ఉద్ధరిస్తాను చూస్తూవుండు "

"మళ్లీ హిప్నాటిజమా ?"

"నీ మొహం ! హిప్నాటిజమా, గాడిదగుడ్డా "

"మరి ప్రొద్దున్న హిప్నాటిజంతో ఏదో చేసేవన్నావు ?"

"నేనలా అనలేదే ! నా మాటలు జ్ఞాపకం చేసుకో — "

"సరేలే ! ఇంతకీ ఏమయింది ?"

"ఆ రోజు రాత్రి కోయవాడి దగ్గరకెడితే అక్కడ ఓ పెద్దమనిషి కోడిలా కూర్చుని 'కొక్కొరోకో' అని అరుస్తున్నాడు ఆయన ఎదురగా నిలబడి, ఆ కోయవాడు 'హిప్నాట్' చేస్తున్నాడు నే వెళ్ళగానే ఆ కోడిని రూము మూల కూర్చోమని చెప్పి, నాతో కాస్సేపు మాట్లాడి, మళ్లీ కోడిగారిని పట్టుకుని ఆయన చెవిలోంచి రెండు, ఆయన క్రింద నించి మూడు కోడిగుడ్లు తీసేడు నే వచ్చేముందు ఆయనచేత ఐదు కోడిగుడ్లు ఒకసారి పెట్టించడం తమాషా అయిందిట మూడువందల రూపాయలు కక్కకపోతే ఇలాగే రోజుకి పది కోడిగుడ్లు పెడుతూ వుంటారు, జాగ్రత్త అని భయపెడితే, గుడ్లు తేలేసి తండ్రికోడి, తన కొడుకుని ఇంటికి పంపిందిట, మూడువందలు తొందరగా తెమ్మని కోడిపిల్ల డబ్బుతీసుకుని వచ్చేటప్పటికి, నేను అక్కడవున్నాను నన్ను చూసి కోడిపిల్ల గతుక్కుమంది తండ్రికోడి మూడువందలూ కోయవాడికి నైవేద్యం పెట్టింది ఇదంతా చూసి, గాభరావేసి, నేను బయటికి పరుగెడితే, కోళ్ళు రెండూ నా వెంటపడి నా కాళ్ళట్టుకున్నాయి ఎవ్వరికీ చెప్పద్దని బతిమాలేయి కోయస్వాములు, ఈలోగా, సామాను సర్దుకుని పరారీ అయ్యేరు "

"కోళ్లెవి ?"

"నీ నెత్తిమీద వున్నాయి — మట్టిబుర్ర వెధవా "

"ఓహో ! — ఓరి — — — " ★